## ప్రజావాణి ఫిర్యాదులను..

《 మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ 》

# వెంటనే పరిష్కరించాలి



కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 8 : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత నిస్తూ వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలను నుంచి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లా అధికారులు కచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, అర్జీలు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో 193 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్ మండలంలో..

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 8: ప్రజావాణిలో వచ్చిన వినతులపై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారమయ్యేలా కృషి చేయనున్నట్లు ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో జరిగిన ప్రజావాణిలో మండలం పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మల్కాజిగిరిలో రెండు ఫిర్యాదులు..

మల్కాజిగిరి, జనవరి 8: ప్రజల ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తామని మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ రాజు అన్నారు. మల్కాజిగిరి సర్కిల్ డీసీ, అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణిలో రెండు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అల్వాల్ సర్కిల్ పరిధి.. ఓల్డ్ అల్వాల్‌లోని జిల్లా పరిషత్ బాలుర స్కూల్ కాంపౌండ్‌లో నుంచి గతంలో వేసిన డ్రైనేజీ పైపులైన్ వల్ల విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, వాటిని వెంటనే తొలగించి..పక్క నుంచి పైపులైన్ వేయాలని నాయకులు అల్వాల్ డీసీ శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.

### కాప్రాసర్కిల్ కార్యాలయంలో..

కాప్రా, జనవరి 8: కాప్రా సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పి.ముకుందరెడ్డి, అధికారులు పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి మూడు ఫిర్యాదులు అందినట్టు అధికారులు తెలిపారు.



తిరుమలనగర్‌లో వీధుల సూచిక బోర్డులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## మౌలిక వసతుల కల్పనకు కృషి

కాప్రా, జనవరి 8 : నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ తిరుమలనగర్ కాలనీలో ఉన్న వీధులను సులువుగా గుర్తించేందుకు ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను ఎమ్మెల్యే, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నారు. అనంతరం తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల కరాటే శిక్షణను కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. విద్యార్థులు చదువుతో పాటు కరాటే శిక్షణలో నైపుణ్యం సంపాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పి.మల్లేశ్ గౌడ్, సెక్రటరి అమరేంద్రబాబు, వెంకన్నగౌడ్, చంద్రశేఖర్, శ్రీనివాస రావు, దాస్, రాజు, రఫీక్, జైపాల్ నాయుడు, మురళీకృష్ణ, శశికళ, కరుణాకర్ పాల్గొన్నారు.

## గుర్రపుడెక్క తొలగింపు పనులు ప్రారంభం



ఉప్పల్, జనవరి 8 : చెరువుల సుందరీకరణకు కృషి చేస్తున్నామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం పటేల్‌కుంట చెరువులో గుర్రపుడెక్క తొలగింపు పనులను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, అశోక్, ఆశన్న, వాసు, బుచ్చన్న, విష్ణు, ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## కీసరగుట్ట స్వామికి పూజలు

కీసర, జనవరి 8: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామివారికి సోమవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో కీసరగుట్టకు చేరుకొని స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తరపున ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, ఆలయ ఈఓ నరేందర్ తెలిపారు.

## ఉప్పల్ ఓటర్లు 5,33,149

ఉప్పల్, జనవరి 8 : ఉప్పల్ నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాను అధికారులు సోమవారం విడుదల చేశారు. ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి కావడంతో ఓటర్ల జాబితాను ప్రకటించారు. నియోజకవర్గంలో పురుషులు 3,10,907 ఓటర్లు, 2,22,242 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్ 38 మంది ఓటర్లు, సర్వీస్ ఓటర్లు 158 మంది ఉన్నారు. నియోజకవర్గంలో మొత్తం 5,33,149 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం

మేడ్చల్ రూరల్,జనవరి 8: మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో సోమవారం సర్పంచ్ వెన్నెల రామకృష్ణుడు సహకారంతో మెడిసిటీ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 103 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఆపరేషన్‌కు 33 మందిని రెఫర్ చేశారు. వార్డు సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.

## దర్జీల సమస్యలు పరిష్కరిస్తాం

మల్కాజిగిరి, జనవరి 8: దర్జీల సమస్యలు పరిష్కరిస్తామని అల్వాల్ సర్కిల్ మేరు సంఘం అధ్యక్షుడు రాపర్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మేరు సంఘం తెలంగాణ జోన్ 11 అల్వాల్ సర్కిల్ అధ్యక్షుడిగా రాపర్తి చంద్రశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, బాలయ్య, కొండయ్య, భిక్షపతి, కీర్తి, సుధాకర్, గణేశ్, కరణ్ పాల్గొన్నారు.

## 10న సర్వసభ్య సమావేశం

శామీర్‌పేట, జనవరి 8 : మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎంపీపీ ఎల్లూబాయిబాబు, ఎంపీడీవో వాణి గర్దాస్ సోమవారం ప్రకటనలో తెలిపారు. శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 10న ఉదయం 11:30 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## దాడి చేసిన వ్యక్తి పై కేసు

మేడ్చల్, జనవరి 8 : దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదైన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... సికింద్రాబాద్ భోలక్‌పూర్‌కు చెందిన ఏసూరి పద్మారావు మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి..కిష్టాపూర్‌లో 92 గజాల స్థలాన్ని కొనుగోలు చేశాడు. ఈ నెల 4న కొనుగోలు చేసిన ప్లాట్ దగ్గరకు వెళ్తే పక్క ప్లాట్‌కు చెందిన ప్రసాద్, రాజు ఆ స్థలం కొనవద్దని హెచ్చరించారు. తిరిగి సోమవారం పెద్దల సమక్షంలో మాట్లాడుకుందామని పద్మారావును పిలిచి ప్రసాద్ తన అనుచరులు రాజు, శేఖర్, నారాయణలతో కలిసి దాడి చేశాడు. ప్లాట్ దగ్గరకు వస్తే చంపుతానని బెదిరించాడు. దీంతో పద్మారావు మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రైల్వే గేట్ సమస్యను పరిష్కరిస్తా



రైల్వే అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జనవరి 8: రైల్వే గేట్ (లెవల్ క్రాసింగ్) వద్ద వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో రైల్వే అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. రైల్వే అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలన్నారు. ఎంఎంటీఎస్ రెండో దశలో జరుగుతున్న పనులు దాదాపు పూర్తి కావొచ్చాయని తెలిపారు. మౌలాలి నుంచి సనత్‌నగర్ వరకు మౌలాలి హౌసింగ్ బోర్డు, నేరేడ్‌మెట్, భూదేవినగర్, ఫిరోజ్‌గూడ మీదుగా ఎంఎంటీస్ రైళ్లు త్వరలో ప్రారంభం కానున్నాయని చెప్పారు. నేరేడ్‌మెట్ రైల్వే స్టేషన్ వద్ద ఉన్న గేట్‌ను తాత్కాలికంగా విస్తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ డీఈఈ రవీందర్ గౌడ్, ఏఈఈ రంజిత్ కుమార్, జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్స్ నార్త్, వెస్ట్ జోన్‌ల డీఈఈలు రేణుక, రామచంద్రరావు, సుందర్శన్, ఏఈఈ వరుణ్, వాటర్ వర్క్స్ డీజీఎం భాస్కర్, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, రాముయాదవ్, అనిల్‌కిశోర్, పరశురాంరెడ్డి, రమేశ్, పరమేశ్ పాల్గొన్నారు.

## 'బాడీ బిల్డింగ్'లో ప్రథమ స్థానం



పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన అన్వర్‌కు కప్‌ను అందజేస్తున్న నిర్వాహకులు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 8: నగరంలో నిర్వహించిన బాడీ బిల్డింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో మండల పరిధిలోని మర్రిపల్లిగూడకు చెందిన ఎండీ అన్వర్ ప్రథమ స్థానంలో నిలిచాడు. నగరంలోని షేక్‌పేట్‌లో మీర్ అలీ క్లాసిక్ బాడీ బిల్డింగ్ ఫిజిక్ చాంపియన్ షిప్ క్రీడా పోటీలు ఇటీవల జరిగాయి. ఈ క్రీడల్లో అన్వర్ పాల్గొని ప్రథమ స్థానంలో నిలవడంతో కప్‌తో పాటు ప్రశంసా పత్రం అందజేశారు. అన్వర్‌ను గ్రామానికి చెందిన నాయకులు, యువజన సంఘాల సభ్యులు అభినందించారు.

## కరాటేలో సత్తా చాటిన విద్యార్థులు...



కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బోడుప్పల్ విద్యార్థులు

బోడుప్పల్, జనవరి 8: దక్షిణాసియా కరాటే చాంపియన్‌షిప్ పోటీలో బోడుప్పల్‌కు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించినట్లు కరాటే కోచ్ నవీన్ తెలిపారు. న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన కరాటే పోటీల్లో 2వేల మంది విద్యార్థులు పాల్గొని సాయిప్రియ, సమీక్ష, భవన్‌కుమార్, సహస్ర తేజు, భువన్ తేజ్, తేజస్వి, నిత్య స్వర్ణపతకం సాధించారు. అలాగే ఆదిత్య, రియాన్స్, కార్తిక్, వైష్ణవి రజత పతకం, భువనేష్ కాంస్యపతకం సాధించారని కోచ్ వెల్లడించారు. కాగా వీరు త్వరలో నార్వేలో జరిగే స్వీయరక్షణ శిక్షణా శిబిరానికి ఎంపికైనట్లు కోచ్ తెలిపారు.

## క్రైస్తవ మత పెద్దలకు కానుకలు

నేరేడ్‌మెట్, జనవరి 8: ప్రజలు సుఖ, శాంతులతో జీవితం గడపాలని గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. సోమవారం గౌతంనగర్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీస్తు మత పెద్దలకు కానుకలను కార్పొరేటర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యేసు చూపిన మార్గాన్ని క్రైస్తవులు అనుసరించి దేశంలో శాంతిని నెలకొల్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు పనులు ప్రారంభం

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 8 : అందరి సహకారంతో నాగారం మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు సింహపురి కాలనీలో రూ.20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్ దివ్య, నాయకులు దయాకర్ రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తా

కాప్రా, జనవరి 8: కాప్రా డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న భూగర్భడ్రైనేజీ పైపులైన్ సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు అన్నారు. డివిజన్ పరిధిలోని శాలివాహన ఎన్‌క్లేవ్, సాయిప్రియా కాలనీల్లో సోమవారం కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ అవసరాలకు అనుగుణంగా భూగర్భడ్రైనేజీ పైపులైన్లు ఏర్పాటు చేయాలని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కార్పొరేటర్ జలమండలి డీజీఎం సతీశ్, మేనేజర్ రోహిత్‌తో చర్చించి.. ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. అలాగే సాయిప్రియా కాలనీలో డ్రైనేజీ పైపులైను పనులు పూర్తయిన తర్వాతే సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనుల పరిశీలన

ఉప్పల్, జనవరి 8 : చిలుకానగర్ డివిజన్‌లోని శ్రీనగర్‌కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సోమవారం చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ పరిశీలించారు. ఈ మేరకు పనులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్, నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, జగన్, శ్రీనివాస్, చేర్యాల శ్రీనివాస్, మహమూద్, శ్యామ్, బాలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కాప్రా, జనవరి 8: మౌలాలి సబ్‌స్టేషన్ పరిధి 11కేవీ ఉప్పర్‌గూడ, 11కేవీ ఎఫ్‌బీపీ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో చెట్లకొమ్మల తొలగింపు, విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ వెంకట్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉప్పర్‌గూడ, పార్థివ్ బస్తీ, సంజయ్‌గాంధీ నగర్, రాజానగర్, సిల్వర్ స్ప్రింగ్ అపార్ట్‌మెంట్, రైల్వే హెచ్‌టీ సర్వీసెస్, రైల్వే క్వార్టర్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారులు పేర్కొన్నారు.

## యాప్రాల్‌లో ముగ్గుల పోటీలు



బహుమతులు అందజేస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే సతీమణి మమతారెడ్డి

నేరేడ్‌మెట్, జనవరి 8: సంక్రాంతి పండుగ సందర్భంగా నేరేడ్‌మెట్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు వసగోని శోభా గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మమతా రెడ్డి హాజరై గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

### దేవాలయంలో ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి, జనవరి 8: అల్వాల్‌లోని బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమతారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు మర్రి మమతా రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, ఢిల్లీ పరమేశ్, సంజీవరెడ్డి, సురేందర్ రెడ్డి, వీణ, మమత పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి దివ్యదర్శనం



భక్తులకు మూడు రూపాల్లో దర్శనం ఇస్తున్న శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి

నేరేడ్‌మెట్, జనవరి 8: ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారు సోమవారం భక్తులకు మూడు రూపాల్లో దర్శనం ఇచ్చారని ఆలయ ప్రధాన అర్చకుడు ముడుంబై వేంకటరమణాచార్యులు, అర్చకులు తులసి వేంకటరమణాచార్యులు తెలిపారు. ఉదయం నుంచే దేవాలయానికి పెద్ద ఎత్తున భక్తులు తండోపతండాలుగా తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏబీ రవీంద్ర రెడ్డి, క్లర్క్ సంద్ర సుధాకర్ తెలిపారు.

## అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ



అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

మేడ్చల్ జోన్ బృందం, జనవరి 8 : అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ కార్యక్రమం.. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జై శ్రీరామ్ నినాదాలతో ర్యాలీలు, కలశ శోభా యాత్ర నిర్వహించారు. ఈ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు భక్తి శ్రద్ధలతో మంగళహారతులు పట్టారు. మేడ్చల్ పట్టణం, మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట, ఘట్‌కేసర్ మండల పరిధిలోని చౌదరిగూడ విజయపురి కాలనీ, పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో, నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలు, కీసర మండలం కేంద్రంలో, శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యులు అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్ సురేఖ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్ పాల్గొన్నారు.

**– చర్లపల్లి :** శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు కుషాయిగూడ ఆధ్వర్యంలో భవానీనగర్, కుషాయిగూడ, చర్లపల్లి, ఏఎస్‌రావునగర్, కాప్రా డివిజన్, తదితర ప్రాంతాల్లో అయోధ్య శ్రీరాముడి అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు ప్రభాకర్, శ్రీధర్, సంపత్, మురళీపంతులు, చలపతి, సుమంత్, విజయ్, సాకేత్‌గౌడ్‌లతో పాటు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

**– కాప్రా :** కాప్రా డివిజన్ శ్రీశ్రీనివాస ఆఫీసర్స్‌కాలనీలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను కాలనీలో గడప, గడపకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిర, కుసుమ కుమారితో పాటు కాలనీ అధ్యక్ష కార్యదర్శులు చంద్రమౌళీశ్వరరావు, భాస్కర్‌రెడ్డి, ఠాగూర్, శంకర్‌రావు, ఇంద్రారెడ్డి, పాల్గొన్నారు.

## కమ్యూనికేషన్ స్కిల్స్‌తోనే జీవితంలో ఉన్నతి



మేడ్చల్, జనవరి 8 : ప్రసార నైపుణ్యాలపై పట్టు సాధించాలని జేఎన్టీయూహెచ్ అధ్యాపకురాలు ఎన్‌వీఎస్ఎన్ లక్ష్మి పేర్కొన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఆంగ్ల భాషపై 'లిటరరీ యూఫోరియా' పేరుతో ఫెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... కేవలం కోడింగ్ మాత్రమే పరిమితమైతే సరిపోదని, ఎంత పరిజ్ఞానం ఉన్నా ప్రసార నైపుణ్యాలు లేకపోతే జీవితంలో ఉన్నతిని సాధించలేరన్నారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ఆంగ్ల భాషపై మక్కువతో కోడింగ్‌పై పట్టు సాధించారని తెలిపారు. ఆయనను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నర్సింహా రెడ్డి, కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం, హెచ్‌వోడీ సాయి కిరణ్మయి, కన్వీనర్ శైలజారెడ్డి, పలు కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు లేకుండా నమోదు చేయండి

ఈ నెల 17 వరకు ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తి చేయాలి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 8: ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అధికారులను ఆదేశించారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో జరుగుతున్న డాటా ఎంట్రీ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. డాటా ఎంట్రీ పనులను ఈ నెల 17 వరకు పూర్తి చేయాలని సూచించారు. పేరు, ఫోన్ నంబర్, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు నంబర్లను పక్కగా నమోదు చేయాలని, రోజుకు రెండు షిఫ్టులలో పగలు రాత్రి పనిచేసి వేగంగా పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజమల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్‌లో...

మల్కాజిగిరి, జనవరి 8: ప్రజా పాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సిబ్బంది నమోదు చేస్తున్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో 2,28,132 దరఖాస్తులు, అల్వాల్ సర్కిల్‌లో 33,919 దరఖాస్తులు వచ్చాయి. మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల డీసీలు రాజు, శ్రీనివాస్ రెడ్డి దరఖాస్తుల నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్నారు. దరఖాస్తుల్లో ఆధార్, రేషన్ కార్డు, సెల్ ఫోన్ నంబర్లను ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**CAUTION NOTICE**

This is to inform the public at large that my client B. Deven, S/o. Late B. Danaiah, Aged about: 44 years, Occ. Pvt. Employee, R/o H.No.5-2-117, Plot No. 10B,Tirumala Nagar Colony, Moula Ali, Hyderabad, Telangana, claiming that his father namely B. Danaiah, along with G. Krishna Kudbi Thamanker purchased land bearing Sy. No. 20 admeasuring Ac. 2-13 gts. Situated at Chengicherla village, Medipally Mandal, Medchal Malkajgiri District, from Shaik Mohammed Ali and Shaik Azeemuddin through registered sale deed bearing document No. 4585 of 1986, dated: 01.10.1986, who inturn purchased the same from Satpal Sing through a registered sale deed bearing document No. 5475 of 1981, Dated: 29.12.1981. I further inform that after the said purchase during the partition between B. Danaiah and G. Krishna Kudbi Thamankar Vide registered partition deed bearing document No. 4145 of 1988, Dated: 10/05/1988, land admeasuring Ac. 1 -00 gts. fell to the share of B. Danaiah (Father of my client) and an extent of Ac.1- 13 gts. fell to the share of G. Krishna Kudbi Thamankar. By virtue of the said partition deed, the father of my client became the absolute owner and possessor of the land admeasuring Ac.1-00 gts. in Sy.No.20. subsequently father of my client B. Danaiah died intestate on 30-08-1988 leaving behind him his wife and three children as his legal heirs namely B. Vimala, B. Preethi, B. Deven and B. Beulah. Consequent to the death of B. Danaiah, my client and his family members were become the absolute owners and possessors of the land admeasuring Ac.1-00 gts. in Sy.No.20 and are in peaceful possession and enjoyment over the said land situated at Chengicherla village. I further inform that one M. Siddaiah and B.R. Samuel, brother of Late B. Danaiah, purchased land admeasuring Ac. 2-27 gts. in Sy.No.20 which is adjacent to the land owned and possessed by my client through a registered sale deed bearing document No. 4602 of 1986, dated: 03-10-1986. Subsequent to their purchase, the M. Siddaiah and Samuel divided the said land into plots, by excluding the roads, and sold the entire plots through different registered sale deeds in favour of third parties without having any authenticated / approved lay out. It is further inform that one B.R. Samuel and M. Siddaiah after alienating their entire property, illegally executed the land belongs to my client and G.K.Kuthbi Land by creating false, fabricated documents and brought into existence of some registered sale deeds showing false plot numbers and being they are the absolute owners and possessor. I further inform that after getting the knowledge about the same I filed Civil suits Vide **O.S.NO. 696 OF: 2023** berore the I Addl Junior Civil Judge, Medchal - Malkajgiri District, and **O.S. NO. 736 OF: 2023** before the II Addl Junior Civil Judge, Medchal-Malkajgiri District for Declaration to declare the alleged regd sale deeds executed by B.R. Samuel and M. Siddaiah in respect of the lands purchased by B. Danaiah as null and void and not binding on my client and same is pending before the Hon'ble Court.

Therefore this is to further inform the public that some third parties / illegal purchasers are trying to alienate the above mentioned lands without having any valid right, title, therefore if any person(s) enters into any sale transaction (s), agreements, if any in respect of the above mentioned lands, the same would become null and void and not binding on my client.

Sd/- **Y. SRINATH RAO, B. RADHA KRISHNA**
Advocates, Flat No. 403, Lahari Susheela App, Beerappagadda Road, Uppal V&M, Hyderabad.
Ph: 9347474715 / 7893137327